సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 2 డిసెంబర్ 2023 : పేజీలు 8

# జూబ్లీహిల్స్‌లో విజేత ఎవరు?

● అంతుచిక్కని ఓటరు నాడి ● గెలుపోటములపై ప్రధాన పార్టీల మల్లగుల్లాలు


మాగంటి గోపీనాథ్-బీఆర్ఎస్


అజారుద్దీన్-కాంగ్రెస్


దీపక్‌రెడ్డి-బీజేపీ


సిరాజుద్దీన్-ఎంఐఎం

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధించనున్నారో ఎవరికీ అంతు చిక్కడం లేదు. ఎంత గింజుకున్నా నియోజకవర్గంలోని ఓటరు నాడి ఎవరికీ బోధపడడం లేదు. ఈనెల 3వ తేదీన వెలువడే ఎన్నికల తీర్పులో ఇక్కడ విజేత ఎవరు అవుతారో ప్రధాన పార్టీలకు సైతం గోచరించడం లేదు. గెలుపు మాదంటే మాదని పైకి ధాంబికాలు పలుకుతున్నా అన్ని పార్టీల వారినీ అంతర్మథనం భయపెడుతూనే ఉంది. ఓటరన్న ఏ విధమైన తీర్పునిచ్చాడో 3వ తేదీన ఈవిఎం బాక్సులు తెరిచి చూస్తేగానీ తెలిసేలా లేదు. రాష్ట్రంలో గురువారం ఎన్నికలు ఇలా ముగిశాయో లేదో వెంటనే అన్ని టీవీ చానళ్లలో ఎగ్జిట్ పోల్స్ ఇచ్చిన అంచనా ఫలితాలు అన్ని పార్టీల వారినీ భయపెడుతున్నాయి. ఇదిలా ఉంటే ఓవైపు తమ పార్టీ అధినేత కేసీఆర్ నాలుగవ తేదీన, 'మనం ప్రగతి భవన్‌లో విజయోత్సవాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుందాం...సంశయమెందుకు విజయం మనదే'...అని చెప్పారని బీఆర్ఎస్ పార్టీవారు చెబుతుండగా, 'అప్పటిదాకా ఎందుకు ఇప్పుడే సంబురాలు మొదలు పెట్టండని' తమ పార్టీ చీఫ్ రేవంత్‌రెడ్డి చెప్పారని కాంగ్రెస్ వర్గీయులు పేర్కొంటున్నారు. మరోవైపు తూచ్....ఎగ్జిట్ పోల్స్ ఫలితాలన్నీ తప్పే...తమ పార్టీ బంపర్ మెజార్టీతో గెలుస్తుందని బీజేపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల ఫలితాలపై అభిప్రాయాలు ఇలా ఉండగా ముఖ్యంగా హైదరాబాద్‌లో అందరినీ ఆకర్షించే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సైతం ఈసారి గెలుపెవరిదో ఓ పట్టాన ఎవరికీ అర్థం కావడం లేదు. ముఖ్యంగా రెండు దఫాలుగా ఇక్కడినుండి ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్‌కు ఈసారి ఎన్నికలు చుక్కలు చూపించాయని చెప్పవచ్చు. ఓవైపు ప్రభుత్వంపై ప్రజల్లో ఏర్పడిన వ్యతిరేకత కొంత, అభ్యర్థి విషయంలో కూడా కొందరికి ఏర్పడిన విభేదాల ప్రభావం మరికొంత, ఇంకోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి ముస్లిం మైనార్టీ, సెలబ్రిటీ అభ్యర్థిగా ఉండడంతో మైనార్టీ ఓట్లన్నీ అటువైపే వెళ్లిపోతా యేమోనని బీఆర్ఎస్ వర్గీయులను కలవరానికి గురిచేసిందనే చెప్పాలి. పైకి మాత్రం ఛల్...మాకలాంటి భయమేం లేదు, మేం గెలుస్తున్నాం చూడు అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు గులాబీ నేతలు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ టికెట్ చివరి నిమిషంలో మాజీ క్రికెటర్, మాజీ ఎంపీ మహ్మద్ అజారుద్దీన్‌కు కేటాయిం చడంతో జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌లో జోష్ వచ్చింది. అజారుద్దీన్‌కు టికెట్ కేటాయించడంతో అప్పటివరకూ తనకు టికెట్ దక్కుతుందని ఆశించిన పీజేఆర్ తనయుడు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి మనస్థాపంతో కొందరు తన అనుచర గణంతో బీఆర్ఎస్‌లో చేరి గులాబీ కండువా కప్పుకున్నారు. అయినప్పటికీ కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులు చాలామంది హస్తం గూటిని వదల్లేదు. దీంతోపాటు అజారుద్దీన్‌కు సపోర్టుగా చిన్న శ్రీశైలం యాదవ్ తనయుడు, గత ఎన్నికల్లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కూడా రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం, రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరడం, మరికొందరు నేతలు మురళీగౌడ్, ఉపేందర్‌రెడ్డి తదితరులంతా అజారుద్దీన్‌కే మద్ధతుగా నిలవడంతో పార్టీ బలం అనూహ్యంగా పెరిగింది. పార్టీ సీనియర్ నాయకులు భవానీ శంకర్ తదితరులు పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని ముమ్మర ప్రయత్నాలు చేశారు. అంతేగాక అజారుద్దీన్‌కు ఉన్న వ్యక్తిగత ఇమేజ్‌తోపాటు, మైనార్టీల ఓట్లు అతనికి లాభించే అవకాశంగా మారింది. ఈ తరుణంలో ఎంఐఎం పార్టీ మొదట్లో తమ అభ్యర్థి ఇక్కడ పోటీ చేయడని ప్రకటించినా చివరలో అభ్యర్థిని (షేక్‌పేట్ కార్పొరేటర్ రషీద్ ఫరాజుద్దీన్‌ను) ప్రకటించి పోటీకి దింపింది. ఇక్కడ ఎంఐఎం గెలుపుకోసం కాకుండా ఒక రాజకీయ ప్రయోజనం కోసం మాత్రమే బరిలోకి అభ్యర్థిని దింపినట్లు పలువురు విశ్లేషకుల అభిప్రాయం. ఇదంతా బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కలిసి చేసిన ఎత్తుగడ అనీ, మైనార్టీల ఓట్లు కాంగ్రెస్ పార్టీవైపు మళ్లకుండా ఓట్లు చీల్చడానికే ఇలా చేశారని రాజకీయ విశ్లేషకుల అంచనా. ఇదిలా ఉంటే బీజేపీ పార్టీ విద్యావంతుడు, మంచి వ్యక్తిగా పేరున్న లంకాల దీపక్‌రెడ్డిని అభ్యర్థిగా చాలా ఆలస్యంగా మూడవ జాబితాలో పేరు ప్రకటించి బరిలోకి దింపింది. లేట్‌గా వచ్చినా లేటెస్ట్‌గా వచ్చాడన్న చందంగా దీపక్‌రెడ్డి అనూహ్య ంగా క్యాడర్‌ను పెంచుకుని చాపకిందనీరులాగా ప్రచారాన్ని కొనసా గించి ప్రధాన పార్టీల్లో గుబులు పుట్టిస్తున్నారు. మైనార్టీల ఓట్లన్నీ మూడు పార్టీలకు చీలిపోయి మిగతా ఓట్లన్నీ తమకే పడ్డాయని, తామే జూబ్లీహిల్స్‌లో విజయ ఢంఖా మోగించబోతున్నామని దీపక్‌రెడ్డి వర్గీయులు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికీ గెలుపు మాదంటే మాదని బీరాలు పోతున్న పార్టీలు బల్లగుద్ది మేమే గెలుస్తు న్నామని అనలేక పోతున్నాయి. ఓటరన్న ఇచ్చిన షాక్ 3వ తేదీన ఎవరికి తగులుతుందో, ఎవరికి మేలు చేస్తుందో చూడాలి. జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన ఈ తీర్పులో విజేత ఎవరో మరొక్క రోజులో తేలిపోతుంది.

## మైనర్ బాలికపై అత్యాచారం

### యువకుడి రిమాండ్



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. అభం శుభం తెలియని మైనర్ బాలికపై లైంగక దాడికి పాల్పడ్డ మువకున్ని బోరబండ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోరబండ పీఎస్ పరిధిలోని సైట్ 3 ప్రాంతంలో 9 సంవత్సరాల బాధిత మైనర్ బాలిక తల్లితండ్రులతో కలిసి నివాసం ఉంటున్నారు. వారి ఇంటి దగ్గరలో ఏపిలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన సాయికుమార్ 23 నివాసం ఉంటు కార్పెంటర్ పనులు చేస్తుంటాడు. తల్లితండ్రులు పనిపై బయటికి వెల్లడంతో బాధిత బాలిక ఆడుకుంటున్న క్రమంలో బుదవారం రాత్రి నిందితుడు సాయి బాలికను బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైన చెబితే మీ కుటుంబ సభ్యులను చంపేస్తానని బెదిరించి అక్కడ నుండి పారిపోయాడు. బాలిక ఏడ్చుకుంటు కూర్చోవటాన్ని గ్రహించిన ఇరుగుపొరుగు వారు గట్టిగా ప్రశ్నించడంతో అసలు విషయం బయట పడింది. బాలిక తల్లితండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టంపై కేసు నమోదు చేసి బోరబండ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందుతుడు సాయి శ్రీకాకుళంలో ఉన్నాడని సమాచారం తెలియడంతో గురువారం అదుపులోకి తీసుకొని నేడు రిమాండ్‌కు తరలించామని ఎన్స్‌పెక్టర్ విజయ్ తెలిపారు.

## పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో

# అగ్నిప్రమాదం

● పలు అనుమానాలకు తావిస్తున్న అగ్నిప్రమాదంగా నేతల ఆందోళన ● మూడో అంతస్తులోని ప్రధాన ఫైల్స్ దగ్ధం ● ఎండి మనోహర్‌పై అనుమానం ● హై లెవెల్ కమిటీతో ఎంక్వయిరీ చేయాలి ● సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్



వివరాలు 3లో

# స్ట్రాంగ్ రూంల చుట్టూ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు

## జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి





పరిగి మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః శాసనసభ ఎన్నికల నిర్వహణ అనంతరం ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల చుట్టూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. శుక్రవారం పరిగి మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ తో కలిసి స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ పరిగి లోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈవీఎంలను ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల చుట్టూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇక్కడ కూడా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ చుట్టూ నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు అందజేశారు.

# ఊహించిని మెజార్టీతో వీర్లపల్లి విజయం తథ్యం

- తెలంగాణలో నియంత పాలనకు చరమగీతం పాడేరోజులు ఆసన్నమయ్యాయి
- ఈనెల 3న వెలువడే ఫలితాలతో షాద్‌నగర్‌లో వీర్లపల్లి భారీ మెజార్టీతో గెలుపొందనున్నారు
- సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01): షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ 20 వేలకు పైచిలుకు మెజారిటీతో గెలు పొందడం తథ్యమని కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో నియంత పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలంతా కాంగ్రెస్ కు మద్ధతివ్వడంతో వీర్లపల్లి శంకర్‌కు ఊహించిన దానికంటే అధిక మెజార్టీని ఇవ్వడం ఈనెల 3న తేటతెల్లమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లిలో అంబటి ప్రభాకర్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఓటింగ్‌శాతం పెరిగి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారిందని తెలిపారు. తెలంగాణలో కొనసాగిన కుటుంబపాలనకు విసుగెత్తిన అన్నివర్గాల ప్రజలు అధిక మెజార్టీ కాంగ్రెస్ పార్టీ ని కోరుకుంటున్నారన్నారు.వీర్లపల్లి విజయంతో షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడంతో పాటు రాష్ట్రంలోనూ మెజార్టీ సీట్లను కైవసం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం తథ్యమని అంబటి ధీమా వ్యక్తం చేశారు.

# ఎయిడ్స్ అంటువ్యాధి కాదు

## -ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

## -కళాశాల మెడికల్ సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 1) ః ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదని, వ్యాధి సోకితే మందులతో నయమైవుతుందని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల మెడికల్ సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాల బృందం, మెడికల్ విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులతో చేవెళ్ల ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎయిడ్స్ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధి అయినప్పటికి పౌష్టికాహారం తీసుకుంటూ వైద్యుల సూచన మేరకు మందులు వాడితే జీవితాకాలాన్ని పెంచుకోవచ్చాన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సుఖవ్యాధుల భారీన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎయిడ్స్ రోగుల చికిత్స కోసం తమ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధి సోకినవారిని చిదరించుకోవద్దని, అమార్యదగా ప్రవర్తించవద్దని, వారికి ధైర్యం చెప్పాలని సూచించారు. కళాశాలలో ప్రత్యేక విభాగం అందుబాటులో ఉందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన రావాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల హెచ్‌వోడి డాక్టర్ ఆశోక్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వర్‌రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పవిత్ర, విష్ణు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



మర్పల్లి, మేజ్‌న్యూస్ (డిసెంబర్ 01)ః దామస్తపూర్ గ్రామంలో అంతారం సమ్మయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి అనుచరులో అంత్యక్రియల ఖర్చుకోసం రూ. 5000 వేలు అందించారు. ఆ డబ్బులను దామస్తపూర్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబానికి అందజేశారు.

# తాండూరు నుండి పరిగికి తరలించిన ఈవీఎం (ఓట్ల)మెషీన్‌లు

## -స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిన ఈవీఎం మెషీన్‌లు

## -ఎమ్మెల్యే అభ్యర్థుల భవిష్యత్తు ఈ మెషీన్‌లలోనే



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః వికారాబాద్ జిల్లా తాండూరు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవిఎం మెషిన్ లు శుక్రవారం నాడు తాండూరు నుండి పరిగి కేంద్రానికి తరలించారు.తాండూరుకు సంబంధించిన ఓట్ల లెక్కింపు రేపు ఆదివారం పరిగిలో జరగునున్న విషయం తెలిసిందే. తాండూరు నియోజికవర్గంలో మొత్తం రెండు వందల అరవై తొమ్మిది పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆయా కేంద్రాల్లో ఈవిఎం,వివి ప్యాట్ మెషీన్ లు ఏర్పాటు చేశారు. వీటితో పాటు అదనంగా మరో 107 మెషీన్ లను అందుబాటులో ఉంచారు.రెండు రోజుల క్రితం అనగా గురువారం నాడు ఎన్నికల పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.ఈ పోలింగ్ కు సంబంధించిన ఈవిఎం,వివి ఫ్యాట్ లను తాండూరు పట్టణంలోని సైంట్ మర్ప్ హై స్కూల్ లో భద్రపరిచారు.ఈ భద్రపరిచిన మెషీన్ లను నిన్న శుక్రవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య పరిగి పట్టణం లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం లో ఏర్పాటు చేసిన కేంద్రానికి తరలించారు.ఆయా పార్టీల ఏజెంట్ ల తో కూడి వివిధ శాఖల అధికారుల సమన్వయంతో భారీ బందోబస్తు మధ్య వాహనాల్లో పరిగికి తరలించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు


★మక్తమాధారం గేటు వద్ద ఘటన – క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించిన కుటుంబీకులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01): కడ్తాల్ మండలం మక్తమాధారం గేటు వద్ద బైక్ అధుపుతప్పి ఓ గాయపడ్డ ఘటన శుక్రవారం ఉద యం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తల కొండపల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన మురహరి బైక్‌పై కడ్తాల్ వైపు వెళుతుండగా మక్తమాధారం గేటు మూలమలుపు వద్ద బైక్ అధుపు తప్పి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు మురహరిని చికిత్స నిమిత్తం కడ్తాల్‌కు తరలించారు.

# పర్యాటక శాఖ ప్రధాన కార్యాలయంలో
# అగ్ని ప్రమాదం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :హిమాయత్ నగర్ లోని తెలంగాణ పర్యాటక శాఖ ప్రధాన కార్యాల యంలో శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటలకు భారీ అగ్నిప్ర మాదం సంభవించింది . కార్యాల యంలోని మూడో అంతస్తులో ఉన్న అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో చెలరేగియిన మంటలకు పలు ప్రధాన ఫైల్లు దగ్ధమ య్యాయి.వెంటనే అగ్నిమాపక సిబ్బం దికి సమాచారం ఇచ్చిన భద్రత సిబ్బంది.ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదువు చేశారు.షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు ప్రమాదం సంభ వించినట్లు అగ్నిమాపక సిబ్బంది ప్రాథమికంగా గుర్తించారు. ప్రమాదంలో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లోని ఫైల్స్ , ఫర్నిచర్ , కంప్యూటర్లు అగ్నికి ఆహుతయ్యాయి.అదే విధంగా మంటలు చెలరేగినప్పుడు కార్యాల యం కింద ఉన్న రెండు ఇన్నోవా కార్ల పై అగ్ని కీలలు పడటంతో అవి కూడా పాక్షికంగా అగ్నికి ఆహుతి అయ్యాయి. సంఘటన సమాచారం తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పర్యాటక భవనాన్ని నాయకులతో కలిసి సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరు పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. **హై లెవెల్ కమిటీతో ఎంక్వయిరీ చేయాలి : సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ .** కేవలం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ వరకే తగలబడటం అనుమా నాలకు



తావిస్తుందని అన్నారు. అగ్రిమెంట్ ఫైల్స్ , లావాదేవీలకు సంబంధించిన పత్రాలు దగ్ధం కావడం విచారకరమన్నారు. సస్పెండ్ అయిన శాఖ ఎండి మనోహర్ , మంత్రి కేటీఆర్ కు అవినాభావ సంబంధం ఉండటం వలన ప్రభుత్వ అవినీతి బయటప డకుండా మనోహర్ ఈ పని చేశాడని అన్నారు. బిఆర్ఎస్ ప్రభు త్వాన్ని కాపాడేందుకే షార్ట్ సర్క్యూట్ పేరిట పర్యాటక భవనాన్ని తగలబె ట్టారని ఆరోపించారు. ఈ ప్రమాదం వెనుక ఉన్న ప్రభుత్వ పెద్దలు ,అధికారులు బయట పడాలి. ఈ ప్రమాదంపై హై లెవెల్ ఎంక్వయిరీ కమిటీ వేసి నిజనిర్ధారణ చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.

# మాటలు నేర్చిన చిలక చికోటి ప్రవీణ్

## - ఎన్నికల్లో స్టార్ కాంపైనర్ గా తనదైన శైలి ప్రచారం - ఆకట్టుకున్న ప్రచారాలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; చికోటి ప్రవీణ్ బీజేపీ లో జాయిన్ ఐన అతి తక్కువ కాలంలోనే బీజేపీ కండువాని బీజేపీ సిద్ధాంతాలని తన భుజాన వేసుకొని 2023 ఎలక్షన్స్ మొత్తానికి బీజేపీ స్టార్ కాంపెయినర్ గా ఏ పదవులు లేకున్నా, ఊరురు తిరిగి ప్రచారం చేసిన చికోటి కు పదవులు వరించేందుకు ఎదురు చూస్తునట్టు సమాచారం. నిన్నటి సర్వేలపై మేధోమధనం చేస్తున్న బీజేపీ అధిష్టానం దృష్టి చికోటి ప్రవీణ్ చేసిన ప్రచారం పై పడినట్టు సమాచారం. ఏ పదవులు లేకపోయినా బీజేపీ అభ్యర్థుల గెలువు కోసం వారిని బలపరుస్తూ మీడియా ని సమన్వయం చేస్తూ అందరి దృష్టి ని ఆకర్షిస్తూ ప్రచారం లో ముందుండి నడిపించిన చికోటి ప్రవీణ్ కు రాష్ట్ర నాయకత్వ పదవి లేదా ఎంపీ టికెట్ పై హామీ ఇచ్చే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఇక హాంగ్ వస్తే బీజేపీ తనదైన చేతురతతో చక్రం తిపి రాజ్యాధికారం దిసగా అడుగులు వేసే అవకాశం లేకపోలేదు!

# అంతా అయోమయం, గందరగోళం






తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఒక ప్రత్యేకతను కలిగి ఉన్న వికా రాబాద్ జిల్లా తాండూరు నియో జకవర్గంపై అందరి దృష్టి నెలకొంది. రకరకాల సంచలనాలకు పేరు పొందిన తాండూరు పై దేశ, రాష్ట్ర రాజకీయాల తోపాటు ఈ ప్రాం తంలోని ప్రజలు తనదైన శైలిలో ముం దుకు సాగడంతో ఎన్నికల ఫలితాల పట్ల అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురీ చుస్తున్నారు. అందరూ ఊహించిన విధంగానే ఉన్నప్పటికిని అయో మ యం, గందరగోళం పరిస్థితి నెల కొంది. తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ నుండి అధికార పార్టీ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ నుండి డీసీసీబీ ఛైర్మెన్ మనోహర్ రెడ్డి పోటీ చేసిన విషయం తెలిసిందే. వీరి తోపాటు ఇక్కడి నుండి జనసేన పార్టీ నుండి శంకర్ గౌడ్, బీఎస్పీ పార్టీ నుండి చంద్రశేఖర్ ముదిరాజ్ తోపాటు మరికొందరు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా భరీలో ఉన్న విషయం తెలిసిందే. ఇక్కడ ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ల అభ్యర్థుల మధ్యనే పోటీ నెలకొని ఓటింగ్ జరగగా, ఎవరూ ఊహించని విధంగా జనసేన, బీఎస్పీ పార్టీల అభ్యర్థులకు కూడా ఓట్లు పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు రోజుల క్రితం జరిగిన ఓటింగ్ సర్వేలో భాగంగా తాండూరు సెగ్మెంట్ లో దాదాపుగా రెండు లక్షల ఇరవై ఎనిమిది వేల నాలుగు వందల తొంభై ఐదు ఓట్లు ఉండగా ఇందులో ఒక లక్ష డెబ్భై నాలుగు వేల రెండు ఓట్లు పోలింగ్ అయ్యాయి. అంటే 73.71 శాతం పోలింగ్ జరిగింది. ఇందులో పెద్దేముల్ మండలం లో 32,310 మంది ఓట్లు వేయగా (83.26%), కోట్ పల్లి 4844 పోలింగ్ వేయగా (80.57%), తాండూరు మున్సిపాలిటీలు మరియు మండల్ 75,645 పోలింగ్ (66.80%), యాలాల్ 31,151 (78.96%), బషీరాబాద్ 30,052(77.94%) మేరకు ఓటింగ్ జరిగింది. అంటే మొత్తం మీద 1,74, 002 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులోని ఓట్లు ఎవరికి ఎక్కడి నుండి ఎక్కువ పడ్డాయని ఆయా పార్టీల నేతలు తర్జనభర్జనలు పడుతూ ఓట్ల లెక్కపై దృష్టి పెట్టి పోలింగ్ బూత్‌ల లెక్కన లెక్కలు కడుతున్నారు. ఆయా గ్రామాలలో తమతమకు ఉన్న పట్టు ఓట్లు పడ్డ విధానం పై లెక్కలు కడుతూ అంచనాలు వేస్తున్నారు. ఏ బూతులో తమకు బలం భాగా ఉందో ఆ బూతు నుండి ఎన్ని ఓట్లు వచ్చాయి, తమకు మెజారిటీ ఎలా ఉంటుందన్న విషయాల పై లెక్కలు కడుతూ ముం దుకు సాగుతున్నారు. తాండూరు పట్టణం తోపాటు నియోజికవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి పేరిట అధిక నిధులు సాధించిన అన్న ధీమా తో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గంపెడు ఆశలు పెట్టుకొని ముందుకు సాగారు. తనదైన శైలిలో ఎన్నికల సమయంలో వివిధ కార్యక్రమాలు: ముఖ్యంగా అనేక కుల సంఘాలతో సమావేశాలు నిర్వ హించడం, ముఖ్యమంత్రి తోపాటు ప్రధాన నేతలను తాండూరుకు రప్పించి వివిధ ప్రోగ్రామ్స్ నిర్వహించి సక్సెస్ అయ్యారు. ఈ సక్సెస్‌తో ఈ ఎన్నికల్లో వేలాది ఓట్ల మెజారిటీతో గెలుపొం దుతున్నట్లు, తరచుగా ఎన్నో సభల్లో బహిరంగ ప్రకటనలు చేశారు. అందుకు తగ్గట్లుగానే విచ్చలవిడిగా డబ్బులు కూడా ఖర్చు చేశారు. తీరా ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే తీవ్ర దెబ్బ తగిలినట్లు రాజకీయ పరిశీలికులు భావిస్తున్నారు.

# గానసభలో పాటలే పాటలు

సినిమా పాటల ప్రియులకు గానసభలో పాటల విందు రెడీ గా ఎదురు చూస్తుంది.డిసెంబర్ 2న జ్ఞానవల్లిక్రియేషన్స్ మధ్యాహ్నం 1గం.నుండి రాత్రి 10వరకు సినీసంగీత విభావరిని నిర్వహిస్తుంది.ఇదేరోజు మ.1గం నుండి శ్రీభానోదయ మ్యూజికల్స్ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి,ఈ 2నే స్వర్వాహిని సంస్థ సినీసంగీత విభావరి,2న వీణాపాణి సినీగీతాల విభావరి గానసభలో మ.1నుండి ప్రారంభం అవుతుంది.డిసెంబర్3న శ్రీసుమధుర ఆర్ట్స్ అకాడమీ సంగీత్ సితారే పాటల విభావరి ఉ.9గం.లనుండి రాత్రి 9గం.లవరకు, డిసెంబర్ 4న అర్చన కల్చరల్ అసోసియేషన్ ఘంటసాల 101 వ జయంతి, మ.1గం.ల నుండి రాత్రి 10గం.లవరకు సినీసంగీత విభావరి ఇదేరోజు 4న ఉ.10గం.ల నుండి రాత్రి 10గం.లవరకు సుబ్బుమ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 5న స్వర్వాహిని సంస్థ సా.5గం.లనుండి సినీసంగీత విభావరి ఉంటుంది.ఈ విధంగా త్యాగరాయగానసభలో ఘంటసాల జయంతి వేడుకలను పురస్కరించుకుని పాటల విభావరులు వరసగా జరుగనున్నాయి. **ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ముషీరాబాద్‌లో గెలుపెవరిదో..?

ముషీరాబాద్ నియోజకవర్గంలో 78685 పురుషులు, 73863మహిళలు , థర్డ్ జెండర్ 3, కుమ్యులేటివ్ వోట్స్ 152551 మొత్తం పర్సంటేజ్-50,54 గా ఎన్నికల పోలింగ్ వివరాలను అధికారులు విడుదల చేసారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ , బీజేపీల పోటాపోటీగా త్రిముఖ పోరులో గెలుపు ఎవరిదనేది ఎవ్వరూ ఊహించలేకపోతున్నారు.పార్టీల అభ్యర్థులు ఎవరికి వారు తమదే గెలుపు అని చెప్పుకోవడం గమనార్హం.-నవంబర్30 రాత్రి 7వరకు 49.61శాతంగా ఓట్లు పోలయ్యాయి. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



ఓటర్లకు కృతజ్ఞతలు తెలపిన అంజన్ : అభ్యర్థి ఎంపిక నుండి పోలింగ్ పూర్తి అయ్యేవరకు వెంట ఉన్న కార్యకర్తలకు ,తన గెలుపుకోసం ఓటు చేసిన ఓటర్లకు ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. హోరాహోరీ పోరులో గెలుపు తనదేనని ఆయన ధీమా వ్యక్తం చేసారు.

**-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## జల్ పల్లిలో ప్రశాంతంగా పోలింగ్ - 28వార్డులలో 55శాతం జరిగిన పోలింగ్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్30):జల్ పల్లి మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా పహాడీ షరీఫ్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు జరిగింది. కొన్నిచోట్ల మాత్రం సమయం ముగిసిన క్యూ లైన్ లలో ఓటర్లు వేచి ఉన్నారు. పోలింగ్ ఉదయం ప్రారంభమైనప్పుడు ఓటర్లు పెద్దగా పోలింగ్ కేంద్రాలలో కనిపించలేదు.కానీ మధ్యాహ్నం నుంచి ఓట్లు వేయడానికి ఎక్కువమంది రావడంతో క్యూ లైన్ లు నిండిపోయాయి. ఉదయం 10:గంటల వరకు 15 శాతం జరిగిన పోలింగ్, 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 55శాతం పోలింగ్ జరిగింది.

**IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT, AT : L.B.NAGAR**
S.O.P.No. 30 OF 2023
BETWEEN:
Chaganti Ramachandra Reddy And 2 others ..Petitioners
A N D
The HDFC Bank Ltd, Rep.by its Manager and All Concerned .. Respondents
To,
R 2). All Concerned
NOTICE
The petitionersi.eChaganti Ramachandra ReddyS/o. Varada Reddy, Aged about 59 years, Occ: Pvt Employee, 2. ChagantiLalitha, W/o. Ramachandra Reddy, Aged about 47 years, Occ: House wife,3. Chaganti Naga Nandini, D/o. Ramachandra Reddy,Aged about 25 years, Occ: Pvt Employee all are residents of H.No.3-9-520/55, Ground Floor, Plot No.55, Sriramnagar Colony, Mansurabad, L.B.Nagar, R.R. District-500068. herein had filed the above Succession OP against The HDFC Bank Ltd, Rep.by its Manager and All Concerned for grant of Succession Certificate in favor of the petitioners being successors and legal heirs being father, mother and sister respectively of deceased Ch.NagaBhanuMaheshwar Reddy (Un-married) who died intestate on 26.02.2022 to claim the Debit Card Accidental Insurance Claim Amount of Rs.5,00,000/-in respect of HDFC Bank account bearing no.50100232968352 situated at Kapil Towers, Ground Floor, Sy.No.115-1, Kapil Towers, IT Park, Gachibowli, Hyderabad-500032.
The Hon'ble Court Ordered for Paper Publication against respondent no.2 on 03.11.2023in "SURYA"News Paper to receive objections if any and the matter is been posted to 13.12.2023at 10:30 A.M. Therefore the general public are requested to appear before the above said court for any objections either in person or through your authorized counsel otherwise the matter will be adjudicated in due process of law.Hence this Notice.
[BY ORDER OF COURT]
**KOPPULA UPENDER REDDY**
ADVOCATE, Mansoorabad, L.B.Nagar, R.R.Dist.M.No.9396359777

# ఈవీఎంల భద్రతను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంకు సంబంధించిన ఈవీఎంలను అధికారులు కోట్లవిజయ్‌భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములోభద్రపరిచారు. ఈ మేరకు ఆ పార్టీ నేతలతో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి భవానిశంకర్ శుక్రవారం ఈవీఎం మిషన్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షనలో ప్రజలు వేసిన ఓటుకు అతిముఖ్యమైన భూమిక ఉంటుంది. ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల తలరాతలు నిర్ణయించే ఈవీఎంలను తారుమారు చేసిన సందర్భాలను గతంలో మనం ఎన్నో చూశాము. ఎన్నికల సంఘం అధికారులు ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా కొంత అనుమానం ఉండడం సహజం ఈ కారణంగా తరుచూ స్ట్రాంగ్ రూములను పరిశీలించడం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే అవుతుందని



భవాని శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవందర్, కాంగ్రెస్ పార్టీ రహ్మత్‌నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గ్యారనాగరాజు, సీనియర్ నాయకులు జాఫర్ హుస్సేన్, సుందర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ బోర్డ్ 1:1 నిష్పత్తిలో బోనస్ ఇష్యును ఆమోదం

## రూ. 100 కోట్లు వరకు నిధుల సమీకరణను ఆమోదం తెలిపింది

Integra Essentia Limited

సోమాజిగూడ/మేజర్ న్యూస్:1: లైఫ్ ఎస్సెన్షియల్స్ వ్యాపారంలో నిమగ్నమైన ప్రముఖ ప్లేయర్ ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్. తన బోర్డు సమావేశంలో 1:1 నిష్పత్తిలో షేర్ల బోనస్ జారీని ఆమోదించింది (ప్రతి ఈక్విటీ షేరుకు ఒక్కో ఈక్విటీ షేరు రూ. 1 చొప్పున. కంపెనీ యొక్క వాటాదారులు రికార్డ్ తేదీ నాటికి), వాటాదారులు మరియు ఇతర చట్టబద్ధమైన ఆమోదాలకు లోబడి. అర్హతగల వాటాదారులను గుర్తించడానికి రికార్డ్ తేదీ నిర్ణయించబడుతుంది మరియు విడిగా మార్పిడికి తెలియజేయబడుతుందనీ తెలిపింది.వృాఎద్ధిని మరింత వేగవంతం చేసేందుకు, మొత్తం రూ. 100 కోట్లు వరకు నిధులను సేకరించేందుకు సెక్యూరిటీల జారీ మరియు కేటాయింపులను బోర్డు ఆమోదించింది. ప్రిఫరెన్షియల్ కేటాయింపు ద్వారా, క్యూ. పి .అర్ , ఏ. డి.అర్, జి డి అర్ ,ఎఫ్ ఫ్ సి సి బి లేదా ఏదైనా ఇతర పద్ధతి లేదా వాటి కలయికతో సహా సరైన ఇష్యూ(లు), ప్రతి విడత రూ. 50 కోట్లు మించకూడదు. అవసరమైన అన్ని బోర్డు నిర్ణయాల కోసం కంపెనీ సభ్యుల ఆమోదాన్ని కోరుతుంది. భారతదేశపు ప్రధాన వ్యాపార సంస్థ / సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ మరియు దాని మెటీరియల్ అనుబంధ సంస్థ / హిమాలయన్ బయో ఆర్గానిక్ ఫుడ్స్ లిమిటెడ్ (సర్వేశ్వర్ గ్రూప్) నుండి రూ. 150+ మిలియన్ల అడ్వాన్స్ ఆర్డర్లను పొందినట్లు కంపెనీ ముందుగా ప్రకటించింది.కంపెనీ తన కస్టమర్లలో చాలా మందితో దీర్ఘకాలిక అవగాహనను పెంపొందించుకుంది మరియు సుమారు రూ.ల విలువైన వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేయాలని చూస్తోంది.

# కింగ్ కోటి జిల్లా ఆసుపత్రికి దక్కిన అరుదైన మరో ఘనత

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (ఢిల్లీ)నుండి న్యాక్స్ మరియు మస్కాన్ సర్టిఫికెట్లను కింగ్ కోటి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి దక్కించుకున్నదని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ తెలిపారు. శుక్రవారం పత్రికా ప్రకటనలో వారు తెలిపిన సమాచారం ప్రకారం... అక్టోబర్ మూడు ,నాలుగు తేదీలలో మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి పంపబడిన డాక్టర్ల బృాఎందం కింగ్ కోటి జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. వారు ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ,సేకరించిన వివరాలను భారత్ మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కు అందజేశారు. ఆ వివరాల ఆధారంగా నేషనల్ క్వాలిటీ అస్యు రెన్స్ సర్టిఫికెట్(ఎన్క్యూ ఏ ఎస్ )ను ఏ ఈ, ఓ పి డి ,ఐ పి డి ,ఓటి ,ల్యాబ్, ఫార్మసీ ,ఆక్సిలరీ సర్వీసెస్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలలో, మస్కాన్(ఎంయుఎస్ క్యు యు ఏ ఎన్ ) సర్టిఫికెట్ను పీడియాట్రిక్ సిఓపిడి, పీడియాట్రిక్ వార్డ్ , ఎన్ .బి. ఎస్ .యు. విభాగాలలో అందజేశారని తెలిపారు. ఈ సర్టిఫికెట్లు సాధించడం పట్ల హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ,ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ జలజ ,మరియు ఇతర విభాగాల డాక్టర్ల బృాఎందం, సిబ్బంది తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ అవగాహన



హయత్ నగర్ మేజర్ , న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్ శుక్రవారం. కళాశాల జంతుశాస్త్ర విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్ . ఎస్ . ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ అవగాహనా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ . కె . జ్యోత్స్న ప్రభ. అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎయిడ్స్ వ్యాధి అనునది హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ అను రోగనిరోధక వ్యవస్థపై దాడి చేసే వైరస్ వలన సోకుతుందని, దీనివల్ల శరీరానికి అంటువ్యాధులు, రోగాలతో పోరాడే శక్తి తగ్గుతుందని మరియు ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమని తెలిపారు. అందువల్ల ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకుని దాని నివారణకు కృాఎషిచేయడం ప్రతిఒక్కరి సామాజిక భాద్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ సరైన ఆహారపు అలవాట్లను కలిగి శారీరక శ్రమతో మానసిక ప్రశాంతతను కూడా కలిగి ఉండాల న్నారు. జంతుశాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ . బి . శ్రీనివాస్ రెడ్డి .మానవుని రోగ నిరోధక వ్యవస్థ, ఎయిడ్స్ వ్యాధి పుట్టుక, విస్తరణ, వ్యాపించే విధానాలు మరియు నివారణ మార్గాలను గూర్చి వివరించారు. కళాశాల ఆంగ్ల అధ్యాపకులు శ్రీ .పి విద్యాసాగర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ వాడకం వంటి దుర్వ్యసనాల వల్ల ఎయిడ్స్ వేగంగా విస్తరిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్ . ఎస్ . ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చింతల రాకేష్ భవాని సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్. కె . సురేష్ రెడ్డి అధ్యాపకులు యం. చెన్నోజి మరియు ఎన్ . ఎస్ . ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



కవి తంగిరాల చక్రవర్తి సుదీర్ఘకాలం పాటు సీపీఎం అనుబంధ పుస్తకప్రచురణసంస్థలో పనిచేసి గురువారం ఉద్యోగవిరమణ చేసారు. ఆనందాచారి, , అనంతోజు మోహనక్రిష్ణ ,సలీమ తదితర సహ ఉద్యోగులు ,తెలంగణ సాహితీ సంస్త ప్రతినిధులు తంగిరాల దంపతులను ఆత్మీయంగా సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.కవిగా,తెలంగాణ సాహితీ ప్రతినిధిగా తంగిరాలకు విస్తృత సేవలు అందించారని వక్తలు ప్రశంసించారు. శుభాకాంక్షలు తెలిపారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**




శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృాఎష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధ రెడ్డి కమిటీ సభ్యులు కార్తీక్ రావు, తాండవ కృాఎష్ణ, జి ప్రసాద్, శ్రీధర్ లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గాంధీ భారీ మెదడుతో గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు.

# 3న గోదాకళ్యాణం...నృత్యరూపకం

గోదాకళ్యాణం కూచిపూడినృత్యరూపకం ఈనెల 3న సా.6గం.లక రవీంద్ర భారతిలో నృత్యకిన్నెర సంస్థ నిర్వహిస్తుంది. బ్నిం-రచన, సంగీతం శ్రీవల్లీశర్మ ,నృత్యగురు మద్దాళి ఉషాగాయత్రి శిష్యులచే ప్రదర్శించబడ తుంది.వాసవి ,సుప్రియ, లక్ష్మిశ్రీ,లౌక్య,సహస్ర, శిరీష,లక్ష్మి,తనయి, గాయత్రి, ఉజ్వల,ఐరా,దీక్షితలు ఈ నృత్యరూపకంలో పాల్గొంటున్నారు. ఈమేరకు ఉషాగాయత్రి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. డా.కేవీరమణాచారి, దాసరి బాలయ్య, డా.కే.సూర్యనారాయణమూర్తి, డా.వోలేటి పార్వతీశం అతిథు లుగా పాల్గొంటారని తెలిపారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల బ్రోచర్‌ను అవిష్కరించిన మామిడి హరికృష్ణ



కర్మంఘాట్ ,మేజర్ విన్యూస్ :ప్రపంచ ప్రఖ్యాత గుర్తింపు పొందిన అంతర్జాతీయ ఐ ఎస్ ఓ సాహిత్య సాంస్కృాఎతిక సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృాఎతిక అకాడమీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాహిత్య అకాడమీ(పూర్వ) సభ్యులు, గుర్రం జాషువా అవార్డు గ్రహీత, డా. బోయి భీమన్న జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో డిసెంబర్ 16,17 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని బుద్దాల కన్వెన్షన్ హాల్లో 30 గంటలపాటు నాన్ స్టాప్ గా నిర్వహించే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు పెంచబడుతున్నాయి. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ శుక్రవారం తెలంగాణ భాష సాంస్కృాఎతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృాఎష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్ కుమార్ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నల్లా భాగ్యలక్ష్మి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సరళ శ్రీ లిఖిత మరియు నల్లా మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధీరవనిత ఈశ్వరి బాయి105వ జయంతి వేడుకలు



## మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ వెల్లడి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దళితుల ఆరాధ్య నాయకురాలు ఈశ్వరి బాయ్ 105వ జయంతిని మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఈశ్వరి బాయి చిత్రపటానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృాఎష్ణ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ .. ఈశ్వరి బాయి చూపిన మార్గం దళితులందరికీ ఆదర్శప్రాయమని పిలుపునిచ్చారు. ఆమె రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఆర్ పి ఐ ) అధ్యక్షురాలుగా , రెండు సార్లు ఎమ్మెల్యేగా, మాజీ కౌన్సిలర్ గా సేవలందించిన ప్రజా నాయకురాలని అన్నారు. ఆనాడు ఎస్సీలపై జరిగిన దాడులపై అసెంబ్లీలోనే ధ్వజమెత్తి అగ్రకుల పార్టీల నేతలకు ముచ్చెమటలు పట్టించిన ధీరవనితగా కొనియాడారు. తాను ఈశ్వరీబాయి చూపిన మార్గంలో ఆర్ పి ఐ పార్టీ తరఫున మహబూబ్నగర్ ,రంగారెడ్డి ,హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేశానని గుర్తు చేశారు. నేటి తరం దళితులు ఆమె ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదే మనము ఆమెకిచ్చే ఘనమైన నివాళిగా గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ అధ్యక్షులు సంకీప్రసాద్ , సమతా సైనిక దళ్ కార్యదర్శి మధు , మద్దే ల నరసింహ , పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో లలితా సహస్రనామ పారాయణం...

## పెద్ద ఎత్తున హాజరైన మహిళలు



కాప్రా, మేజర్ న్యూస్:కాప్రా కమలానగర్ అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన లలితా సహస్ర పారాయణం, అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది మంది మహిళా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మ వారి పారాయణం, కుంకు మార్చనలో పాలొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రతియేట అమ్మవారి పారా యణం, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయకమిటీ పేర్కొంది. అమ్మవారి పారాయణంలో ఆలయ ప్రాంగణం అత్యాధ్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్త బృాఎందం చర్లపల్లి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సూమారు రెండు వేలకు పైగా భక్తులు హాజరై తీర్ధ ప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మనోజ్ నంబూద్రీ, హరినంబూద్రీ, గురుకేశవ్ భట్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైళ్ల మధుసూదన్ రెడ్డిగురుస్వామి, కొటవెంకట్ రెడ్డి, కట్టంగూర్ షరిష్ రెడ్డి, బీబీనాయుడు, హరికిష్ణారెడ్డి, శరత్ బాబులు, సైదాచారీలు పాల్గొన్నారు.



# గోషామహల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే తానంటే తానంటూ చర్చ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గోషామహల్ నియోజ కవర్గం ఏమ్మెల్యే తానంటే తానంటూ అటు బి.జె.పి., ఇటు బి.ఆర్.ఎస్. పార్టీల అభ్యర్థుల అనుచరుల మధ్య నియోజకవర్గంలో పెద్ద చర్చా నెలకుంది. బి.జె.పి. ఏమ్మెల్యే అభ్యర్థిగా,స్థానిక ఏమ్మెల్యే టి. రాజాసింగ్ మూడోసారి గెలిచి,హ్యాట్రిక్ రికార్డును సాధించేందుకు ఉవ్విళ్లుతుండగా, బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్కూడ ఈసారి గోషామహ ల్లో బి.ఆర్.ఎస్. పార్టీ జెండా ఏగుర డం ఖాయమంటున్నారు. గురువారం జరిగిన అసెంబ్లీ సాధారణ ఏన్నికల్లో గోషామహల్ నియోజకవర్గంలో 45.79శాతం మేరకు పోలింగ్ జరిగింది. పోలింగ్ శాతం సగంకుపైగా తగ్గిపోవడంతో బి.జె.పి.,బి. ఆర్.ఎస్.,కాంగ్రెస్,బి.ఏస్పీ పార్టీల అభ్యర్థుల్లో భయం నెలకుంది. ఈ నియోజకవర్గంనుంచి గెలిచే అభ్యర్థి కేవలం తక్కువ మెజారిటీతో గెలిచే అవకాశం ఉందని పలువురు రాజకీయ మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఆదివారం వెలువడే ఏన్నికల ఫలితాలు ఏ పార్టీ అభ్యర్థిని అందలం ఏక్కిస్తుందో అంతవరకు వేచిచూడాలి. స్థానిక ఏమ్మెల్యే టి. రాజాసింగ్ మూడోసారి ఏన్నికల్లో గెలిచి,హ్యాట్రిక్ రికార్డును సాధిస్తారా! లేదా ఓటమి పాలవుతారనే ప్రశ్న స్థానికుల్లో బాగా ప్రచారం అయింది. అదేవిధంగా బి.ఆర్.ఎస్.పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ ఈసారినైనా గెలుస్తాడా ! లేకపోతే ఓటమి పాలవుతాడా అనే ప్రశ్న నెలకుంది. బల్దియా ఏన్నికల్లో నందకిశోర్వ్యాస్ బేగంబజార్ డివిజన్నుంచి తన కూతురు పూజా వ్యాస్ను గెలిపించుకోలేకపోయాడు సరే. కనీసం ఈసారినైనా నందకిశోర్ వ్యాస్ తలరాత మారుతుందో లేదో అనే సందేహం బి.ఆర్.ఎస్. పార్టీ నేతల్లోకూడ నెలకుంది. మొత్తానికి గోషామహల్లో బి.జె.పి. పార్టీయా... .బి.ఆర్.ఎస్. పార్టీయా..... అనేది ఆదివారం తేటతెల్లం అవుతుంది. ఒకవేళ వీరిద్దరిమధ్య ఓట్లు చీలిపోతే, కాంగ్రెస్ పార్టీనుంచి ఏమ్మెల్యే అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీచేసిన ఎం. సునీతారావు ముదిరాజ్కూడ ఏన్నికల్లో గెలుపుపై కొంతమేరకు ఆశలు పెట్టుకున్నారు.

# ఇండియా ఇంటర్నేషనల్ ట్రావెల్ మార్ట్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ హైటెక్స్ లో ఇండియా ఇంటర్నేషనల్ ట్రావెల్ మార్ట్ జరిగింది .తెలంగాణ, ఒడిశా ఉత్తరప్రదేశ్, కర్ణాటక కేరళ రాజస్థాన్ కాశ్మీరి గుజరాత్ స్టోర్లండి. తమిళగాడు. హిమారెట్ ప్రదేశ్ ఢిల్లీ ఉత్తరాఖండ్ మేలయ ఆంధ్ర ప్రదేశ్ అండమాన్ లడఖ్ గోవా. పంజాల్ మొదలైనవి కొని నా ఫాల లూరణం బోర్డుయి ఈ ట్రావెల్ మార్ట్ పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా స్పియర్ ట్రావెల్ మీడియా డైరెక్టర్ రోహిత్ హంగల్,స్పియర్ ట్రావెల్ మీడియా డైరెక్టర్ సంజయ్ హఖూ మాట్లాడుతూ. 'విజయవంతమైన ఇఐటిఎం వు, ముంబై ఢిల్లీ, చెన్నై మరియు బెంగళూరు తర్వాత హైదరాబాద్ యొక్క అద్భాఎతమైన సామర్థ్యాన్ని హైలెట్ చేయడం నాకు చాలా అనందంగా ఉంది పర్యాటకుల సందర్శనలో సంవత్సరానికి 250 పెరుగుదల మరియు ఒక నెగడఆర్థిక వ్యవస్థ హాస్పిటాలిటీ రంగం సహకారంలో పెరుగుదలతో, ప్రపంచ ప్రయాణికులను హైదరాబాద్ ఒక మాదరిగా నిలుస్తుంది. అన్నారు. హైదరాబాద్లోలో హెస్ట్ చేయ బడిన ఐఐటీఎం అసమానమైనటఅవకాశాలను సంధావము ట్రావెల్ పరిశ్రమ నిపుణులు, లావె ఏడెంట్లు హోటలియర్ సరఫరాదారులు, పంపిణీదారులు మరియు భాగస్వాములతో విభిన్న ప్రేక్షకులను ఆకర్షిస్తుంది. అని అన్నారు

# చంపాపేట్ డివిజన్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ ముదిరాజ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ ఓటర్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కి గౌడ్ గెలుపుకు సహకరించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ప్రత్యేకంగా కృాఎతజ్ఞతలు తెలిపారు. ఎల్బీనగర్లో మార్పును కోరుతూ గత కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్న ప్రజలకు ఈనెల మూడో తారీఖున నిజం కాబోతున్నది తెలిపారు. పార్టీలకతీతంగా ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరి కి చేరువ కావడమే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం యువత బలిదానాల కు చలించి కాంగ్రెస్ పార్టీ అప్పటి అధ్యక్షురాలు సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింద నీ గుర్తు చేశారు. కుటుంబ పాలనకు విసిగి వేసారి పోయిన తెలంగాణ ప్రజలు మార్పును కోరుతూ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీనీ ఇచ్చి సోనియా గాంధీ రుణం తీర్చుకునే తీర్పునిచ్చారని తెలిపారు.

# నగరంలో స్వాన్ ఫ్యాషన్, లైఫ్ స్టైల్ వస్త్ర ప్రదర్శన షురూ





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆధునిక.. సంప్రదాయ మేళవింపు కలగలిపిన, స్వాన్ ఫ్యాషన్, లైఫ్ స్టైల్ వస్త్ర ప్రదర్శన టాలీవుడ్ నటి అవికా గోర్ శుక్రవారం బంజారాహిల్స్ లోని లేబుల్స్ ది పాప్-అప్ స్పేస్లో ప్రారంభించారు. ఫ్యాషన్ డిజైనర్లు, మహిళా వ్యాపారవేత్తల వస్త్రోత్పత్తులు ఒకే వేదికలో ఏర్పాటు చెయడం అభినందనీయం ఆని అవికా గోర్ అన్నారు. ఇక్కడి ప్రదర్శన ఉంచిన హ్యాండ్ లూమ్ అండ్ సిల్క్ తో పాటు విభిన్న రకాల ఉత్పత్తులు ఎంతో ఆకట్టుకునే విధంగా విభిన్నంగా ఉన్నయన్నారు. ఔత్సాహిక మహిళా ఫ్యాషన్ డిజైనర్లు, మహిళా పారిశ్రామికవేత్తలు వేలాది సమకాలిన, సాంప్రదాయ చేనేత చీరలు, పట్టు, డిజైనర్ దుస్తులు, ఆభరణాలు, లైఫ్ స్టైల్ ఉపకరణాలు, గృాఎహాలంకరణలు వంటి మరెన్నో ఇక్కడ కొలువుదీరాయని, ఈ ప్రదర్శ న శనివారం రాత్ర వరకు ఉంటుందని నిర్వాహకులు అంజలి రెడ్డి, స్వాతి వేములు తెలిపారు.



ఓటు వేసిన నూతన వధూవరులుః హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తి కుమారుడు రోహిత్ వివాహం నవంబర్29న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వైభవంగా జరిగింది.రోహిత్-వైష్ణవిల వివాహం తరువాత నవంబర్30న జరిగిన ఎన్నికల్లో ఈ నూతన వధూవరులు పాల్గొని ఓటు చేయడం విశేషం!. -ముషీరాబాద్,మేజర్న్యూస్

# 'బీఆర్ఎస్ గెలుపు ఖాయం'-ముఠాగోపాల్



ముషీరాబాద్మేజర్న్యూస్ ః ముషీ రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మొదట్నుంచి తన గె లుపుకోసం నిరంతరం కృషిచేసిన పార్టీ శ్రేణులకు, ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. -ముషీరాబాద్, మేజర్న్యూస్

# ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

▶▶ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం ▶▶ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మాధురి



కుల్కచర్ల మేజర్ న్యూస్(డిసెంబర్ 01)ః ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మాధురి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె మాట్లాడుతూప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంనిప్రతి సంవత్సరం డిసెంబర్ 1 వ తేదీన నిర్వహిస్తారు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించినవారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధి హెచ్ ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసం ఈరోజును జరుపుతారని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఈ వ్యాధిలక్షణాలుహెచ్ఐవీ సోకిన మొదట్లో ఉండే సింప్టమ్స్ ఇవే. జ్వరం, చలి, ఒళ్ళు నొప్పులు, స్కిన్ రాష్, గొంతులో మంట, తల నొప్పి, వికారం, స్టమక్ అప్సెట్, లింఫ్ నోడ్స్ వాపు వంటివి లక్షణాలు సాధారణంగా వచ్చే ఫ్లూ లక్షణాలను పోలి ఉంటాయి కాబట్టి హెచ్ఐవీ అని ఎవరూ అనుమానించరు. తరువాత దశ లో వీటితో పాటూ నైట్ స్వెట్స్, మాటి మాటికీ వచ్చే జ్వరం, నీరసం, వాంతులు, బరువు తగ్గడం, ఓరల్, వజైనల్ ఇన్ఫెక్షన్స్ వంటివి కూడా ఉంటాయి. అయితే, టెస్ట్ చేయించుకుంటే తప్ప ఎవరికీ హెచ్ఐవీ ఉన్నట్లు తెలియదు. క్రానిక్ స్టేజ్ హెచ్ఐవీ కూడా ఆంటీ రెట్రో వైరల్ థెరపీ ద్వారా ఎయిడ్స్ స్టేజ్ లోకి వెళ్ళక పోవచ్చు. ట్రీట్మెంట్ ఎంత త్వరగా మొదలైనదన్న దాని మీద ఇది ఆధారపడి ఉంటుం దని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓచంద్ర ప్రకాష్, ప్రశాంతి, శివాని,రత్నలత సుజాత, వెంకటమ్మ,జ్యోతి, జంగమ్మ,మైభమ్మ,ఆశ కార్యకర్తలు, యాదమ్మ యాదమ్మ, పుష్పలత, ఊర్మిల,పుష్పమ్మ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లోకి ఈవీఎంలు

- స్ట్రాంగ్ రూమ్‌ను సీల్ చేసిన అధికారులు - పరిగిలోని కౌటింగ్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01)ః శాసనసభ ఎన్నికల సందర్భంగా గురువారం నిర్వహించిన పోలింగ్ అనంతరం కౌంటింగ్ సెంటర్‌కు తరలించిన ఈవీఎంలను కౌంటింగ్ సెంటర్ లోని స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు. శుక్రవారం పరిగి మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ లో జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్క్రూటీని నిర్వహించి స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి సీల్ చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి నారాయణ రెడ్డి, సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, సుధాకర్ జయ్లాక్షోలతో పాటు నాలుగు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, విజయ కుమారి, శ్రీనివాసరావు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# కడుమూరు గ్రామంలో శివాలయ వార్షిక మహోత్సవం

- సామూహిక యజ్ఞాలు -పాల్గొన్న నాయకులు భక్తులు





పూడూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 01)ః పరమశివుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని బహుజన నాయకులు బేరి రామచందర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో వెలసిన శివాలయం మహోత్సవ జాతర ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా సామూహిక హోమాలు పెద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. స్వామివారికి రుద్రాభిషేకం మహా యజ్ఞాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం కార్తీక దీపాలంకరణ తో భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రెండవ తారీకు శనివారం రోజు అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు తీర్థ ప్రసాదాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకరాచారి, ఎస్ఎంసి చైర్మన్ వెంకటస్వామి గౌడ్, గ్రామ పెద్దలు విట్టలయ్య గౌడ్, బాలకృష్ణ, వెంకటేష్, శంకర్, కృష్ణ, సురేందర్, రాజు, బేరి శ్రీనివాస్, విష్ణు, రమేష్, గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థుల్లో టెన్షన్- టెన్షన్

▶▶ వికారాబాద్‌లో ఈసారి చాలా టఫ్ ఫైట్.. ▶▶ గెలుపుపై ఎవరి ధీమా వారిది..

▶▶ మెతుకు ఆనంద్- ప్రసాద్ కుమార్‌ల మధ్య రెండో సారి పోటీ.. ▶▶ ఎవ్వరు గెలిచినా 4-5 వేల ఓట్ల మెజార్టీతోనే..?

▶▶ రేపే ఎన్నికల ఫలితాలు






వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 01)ః

వికారాబాద్ నియోజకవర్గంలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు ఆనంద్, ప్రసాద్ కుమార్‌ల మధ్య చాలా టఫ్ ఫైట్ కొనసాగింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి సుమారు 45 రోజులు ఇరు పార్టీల నాయకులు కంటిమీద కునుకు లేకుండా శ్రమించారు. ఆ 45 రోజులు వికారాబాద్‌లో రాజకీయ పరిణామాలు చాలా తారుమారు అయ్యాయి. అనేక మంది నాయకులు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌కు, బీఆర్ఎస్‌ను నుండి కాంగ్రెస్‌పార్టీలోకి చేరి వారి పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం నిరంతరం శ్రమించారు. వికారాబాద్‌లో ముఖ్యంగా ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్, కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ మంత్రి మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ పోటీ పడ్డారు. అదేవిధంగా బీజేపి నుండి నవీన్‌కుమార్, బీఎస్పి నుండి జి.క్రాంతి కుమార్‌లు పోటీ చేసి వారు కూడా అక్కడక్కడ ప్రచారాలు చేసి వారి ఉనికిని చాటుకున్నారు. కాని గట్టి పోటీ మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యనే జరిగింది.

ఎవరి ధీమా వారిదీ.. వికారాబాద్ నియోజకవర్గంలో ధారూర్, కోట్‌పల్లి, బంట్వారం, మర్పల్లి, మోమిన్‌పేట్, వికారాబాద్ మండలాలలో ఓట్లు ఎవరికి ఎక్కడి నుండి ఎక్కువ పడ్డాయని, ఆయా పార్టీల నేతలు తర్జనభర్జనలు పడుతూ ఓట్ల లెక్కపై దృష్టి పెట్టి పోలింగ్ బూతుల లెక్కన లెక్కలు కడుతున్నారు. ఆయా గ్రామాలలో తమతమకు ఉన్న పట్టు ఓట్లు పడ్డ విధానంపై లెక్కలు కడుతూ అంచనాలు వేస్తున్నారు. బూతులో తమకు బలం భాగా ఉందో, ఆ భుత్ నుండి ఎన్ని ఓట్లు వచ్చాయి, తమకు మెజారిటీ ఎలా ఉంటుందన్న విషయాల పై లెక్కలు కడుతున్నారు. మండలాల నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థులు ఫోన్ చేసి ఆ మండలం నుండి తమ పార్టీకి ఎంత మెజార్టీ వస్తుందిన తెలుసుకుంటున్నారు.

సంక్షేమ పథాకాలతో ప్రజల్లోకి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్

వికారాబాద్ నియోజకవర్గంలో ఉన్న సుమారు 130 పై చిలుకు గ్రామాలలో సిట్టింగ్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రచారం చేశారు. ఏ ఒక్క గ్రామాన్ని వదలకుండా ప్రతి ఒక్క ఓటరును కలవాలనే లక్ష్యంగా ప్రచారం చేశారు. 45 రోజులు ఉదయం నుండి సాయంత్రం వరకు అలుపెరగకుండా ప్రచారం తమ గెలుపుకు విశ్వప్రయాత్నాలు చేశారు. అతనే కాకుండా ఆయన సతీమని డా. సభితా ఆనంద్ కూడా ఎన్నోగ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. 6 గ్యారెంటీలతో ప్రజల్లోకి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ పార్టీపై అనేక అవినీతి ఆరోపణలు ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు విరామం లేకుండా ప్రచారం చేశారు. ఆయనతో పాటు తన కూతురు అన్యన్య కూడా ప్రతి గ్రామం తిరిగి తీవ్రంగా శ్రమించింది. తమ నాన్న రెండు సార్లు ఓడిపోయాడని.. ఈ సారి తప్పకుండా గెలిపించాలని ప్రజలను కోరారు.

# ఎన్నికల్లో ఘర్షణలకు పాల్పడుతున్న వారిని పట్టుకున్న పోలీసులకు రివార్డులు

## అందజేసి నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండీల్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గొడవలకు దిగిన వారిని,బోగస్ ఓట్లను వేస్తున్న వారిని ఎంతో ధైర్య సాహసాలను ప్రదర్శించి వారిని అడ్డుకుని పట్టుకున్నందుకుగాను నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండీల్య శుక్రవారం వారిని నగర పోలీస్ కమీషరేట్‌లోని తన కార్యాలయానికి పిలిచి వారిని ప్రత్యేకంగా అభినంచి,రివార్డులను అందజేశారు. నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య చేతులమీదుగా రివార్డులను అందుకున్న వారిలో మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ.గా పనిచేస్తున్న జి. అంబిక,షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ సరిహద్దు పరిధిలో రాజకీయ పార్టీకి చెందిన కొంత మంది పురుషులు,మహిళలు గొడవ పడి,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారి గురించి వెంటనే షాహినాయత్‌గంజ్ పోలీసులకు తగిన సమాచారం అందించి,హుటాహుటీగా అక్కడికి చేరుకున్న షాహినాయత్‌గంజ్ పోలీసులతోకల్సి ఆమె ఘర్షణకు అడ్డుకట్ట వేయడంలో తనవంతు కీలక పాత్రను పోషించినందుకుగాను నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండీల్య ప్రత్యేకంగా ఆమెను అభినందించి,రివార్డును అందజేశారు. అదేవిధంగా హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ పోలింగ్ బూత్‌వద్ద కొందరు బోగస్ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని ధైర్యంగా వారిని అడ్డుకుని,సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, వారిమీద కేసు నమోదు చేయించినందుకుగాను సి.ఎస్.డబ్ల్యు. పి.సి. వినయ్‌కుమార్‌ను నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండీల్య రివార్డును అందజేశారు. ఫలక్‌నుమా పి.ఎస్.లో డబ్ల్యు పి.సి. భోస్లే క్రిష్ణకుమారి పనిచేస్తున్న ఆమె ,కాలాఫత్తర్ పి.ఎస్. పరిధిలోని ఓ పోలింగ్ బూత్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించి,బోగస్ ఓట్లు వేయడానికి ప్రయత్నించగా, వారిని డబ్ల్యు. పి.సి. భోస్లే క్రిష్ణకుమారి పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించి,కేసు నమోదు చే యించినందుకుగాను నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండీల్య ఆమె ధైర్య సాహసానికి మెచ్చుకుని ఆమెకు ప్రత్యేకంగా రివార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సి.పి. (ఎల్. అండ్ ఓ.),అడిషనల్ సి.పి. (ఎస్.బి.) పి. విశ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఓటింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పట్టుకున్న హబీబ్‌నగర్ పోలీసులు

## టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ పోలింగ్ బూత్‌వద్ద బోగస్ ఓటింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను టాస్క్‌ఫోర్స్ సౌత్ వెస్ట్ జోన్ పోలీసుల సహకారంతో హబీబ్‌నగర్ పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి 67నకిలీ ఓటర్ గుర్తింపు కార్డులు,రెండు కెమికల్ బాటిళ్లు,ఓటర్ లిస్ట్,కాటన్,ఒక మినీ స్లిప్ ప్రింటింగ్ మిషన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. బి. బాలస్వామి పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....మహ్మద్ జాకీర్ (40),మహ్మద్ షాబుద్దీన్(28),రితేష్ గుప్తాలుకల్సి ప్రభుత్వ తెలుగు మీడియం హైస్కూల్‌లోగల పోలింగ్ స్టేషన్ 123లో బోగస్ ఓట్లను వేసేందుకు వ్రేలికి వేసిన సిరాను చెరపివేసి,చనిపోయిన వారి ఓట్లు, చిరునామాలో లేని వారి ఓట్లను తిరిగి మరోసారి వారిచేత ఇతరుల పేరిటనున్న ఓట్లను వేస్తున్నట్లు తగిన సమాచారం లభించడంలో హబీబ్‌నగర్ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహకారంతో పోలింగ్ బూత్‌కు వెళ్ళి ముగ్గురు నిందితులను పట్టుకుని,అరెస్టు చేయడం జరిగిందని డి.సి.పి. బాలస్వామి తెలిపారు. ఈ దాడి కేసులో టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. నితికా పంత్ పర్యవేక్షణలో, ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏ.సి.పి. రాజా వెంకట్‌రెడ్డి, హబీబ్‌నగర్ పి.ఎస్. ఇన్‌స్పెక్టర్ రాంబాబు,టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# చందానగర్‌లో వాసన్ ఐ కేర్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రముఖ కంటి ఆసుపత్రి వాసన్ ఐ కేర్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి చందానగర్ లో 7 వ శాఖను ప్రారంభించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ డా. వికాస్ జైన్ మాట్లాడుతూ..వాసన్ ఐ కేర్ ద్వారా ప్రపంచంలోని అత్యుత్తమ నేత్ర వైద్య సదుపాయాలు సామాన్యులకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. ఈ కంటి ఆసుపత్రిలో అనుభవం అత్యుత్త మమైన అనుభవజ్ఞులైన వైద్యులతో సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం వాసన్ చందానగర్ ఇంచార్జి , చీఫ్ సర్జన్ సీనియర్ కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ రతన్ కుమార్ మాట్లాడుతూ..కంటికి సంబంధించిన సంక్లిష్టమైన, నయం చేయలేని అన్ని వ్యాధులను ఈ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రిలో వైద్యులు గుర్తించి చికిత్స చేస్తారన్నారు. కార్పొరేటర్ ఆసుపత్రిలో కంటే మెరుగైన, తక్కువ ఖర్చులతో చికిత్స అందజేస్తామని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.కె.ఉమ, డా.మమతా శెట్టి,డా.రవి కుమార్,డా.స్రవంతి లు పాల్గొన్నారు.

# వైవిధ్యభరిత వారసత్వాన్ని సిద్ధం చేసిన మహారాష్ట్ర టూరిజం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : మహారాష్ట్ర ప్రభుత్వ పర్యాటక విభాగం మహారాష్ట్రను సంపూర్ణ గమ్య స్థానంగా ప్రమోట్ చేస్తూ, వ్యాపారులు తమ పర్యాటక ఉత్పాదనలను ప్రదర్శించేందుకు వీలుగా ఒక డైనమిక్ ప్లాట్ఫామ్ను ఏర్పాటు చేయడానికి భారతదేశం అంతటా విస్తృతమైన వాణిజ్య ఉత్సవాలలో పాల్గొంటోంది, విస్తరణ కార్యకలాపాలను చేపట్టింది; హైదరాబాద్లోని ఐఐటీఎంలో మహారాష్ట్ర టూరిజం పెవిలియన్ ఎగ్జిబిషన్ స్టాల్ను మహారాష్ట్ర ప్రభుత్వ టూరిజం డైరెక్టరేట్ నాసిక్ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ మధుమతి సర్దేశాయ్తో కలిసి హైదరాబాద్లోని పర్యాటక మంత్రిత్వ శాఖ కార్యాలయం సహాయ సం చాలకులు కృపాకర్ రావిపాటి వివిధ మహారాష్ట్ర కంపెనీల ప్రముఖ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు ఈ ఉత్సవం ప్రాంతీయ, ప్రపంచ భాగస్వాములతో కొత్త వాణిజ్య సంబంధాలను ప్రారంభించడానికి అసాధారణమైన అవకాశాన్ని అందిస్తుంది. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రకు చెందిన 16 ప్రతిష్టాత్మక పర్యాటక సంస్థలు పాల్గొంటాయి, పర్యటనలు, హోటళ్లు, రవాణాలు మొదలైన వాటితో సహా మొత్తం పర్యాటక సేవలను ఇవి అందిస్తున్నాయి అని మహారాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ కార్యదర్శి జయశ్రీ భోజ్ తెలిపారు. ట్రేడ్ ఫెయిర్లతో కూడిన వరుస కార్యక్రమాలపై మహారాష్ట్ర టూరిజం దృష్టి సారించింది. ఈ ప్రక్రియలో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ కీలకమైన పర్యాటక వాణిజ్య ప్రదర్శనలలో పాల్గొంటోందిఅని మహా రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక డైరెక్టరేట్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్. పాటిల్ తెలియజేశారు. ఈ ఉత్సవంలో కీలకంగా పాల్గొనేవాటిలో కొన్ని– మహారాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ – హాస్పిటాలిటీ ప్రై.లి. చిమూర్ రిసార్ట్స్ అగ్రికల్చర్, గగన్గిరి టూర్స్ ట్రావెల్స్, హోటల్ సాయి ఛత్ర– షిర్డీ, హోటల్ సాయి జషన్– షిర్డీ, హోటల్ టెంపుల్ ట్రీ– షిర్డీ, జేవైపీ హాలిడే, మహాలక్ష్మి హాస్పిటాలిటీ, టైగర్.కామ్, ట్రావ్నెట్ టూరిజం సర్వీసెస్ ప్రై.లి, ట్రైడెంట్ హాస్పిటాలిటీ సర్వీసెస్, వసుంధర గ్రూప్ ఆఫ్ హాస్పిటాలిటీ, ఎక్స్ప్లోవా డెస్టినేషన్ ప్రై.లి., రవిన్ ట్రెక్, సీఏసీ –ఆల్రౌండర్. ఈ కంపెనీలు హోటళ్లు, టూర్ ఆపరేటర్లు, అగ్రిగేటర్లు, అడ్వెంచర్ టూర్ కంపెనీలు మరియు జంగిల్ సఫారీ కంపెనీల గొప్ప మిశ్రమాన్ని ఏర్పరుస్తాయి.

# రాజకీయ పరిస్థితులపై టిజేఎఫ్ రౌండ్ టేబుల్ సమావేశం

**● తెలంగాణలో రాజకీయ సంక్షోభం రావద్దని కోరుకుందాం ● గతంలో సైతం ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలకు వెళ్లారు ● తద్వారా తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది ● ప్రశ్నించే గొంతుకలపై ఉక్కు పాదం మోపారు ● ప్రజల గొంతుకగా జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ● మేధావులు హాజరు కావాలి: సతీష్ కమాల్**

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తెలంగాణ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తు న్నట్లు అధ్యక్షుడు సతీష్ కమల్, ప్రధాన కార్యదర్శి అమరేందర్ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఒక చారిత్రక మలుపులో నిలబడి ఉంది. పదేళ్ళ పాలనపై తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు ఈవీఎం లలో దాగి ఉంది. కేసీఆర్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ వచ్చిన శక్తులన్నీ మరింత అప్రమత్తంగా కదలాల్సిన సమయమిది. ప్రజల తీర్పును పవర్ పాలిటిక్స్ అపహాస్యం చేసే ప్రమాదం పొంచి ఉన్న తరుణం. అవినీతి సొమ్ముతో, అధికారం పెంచిన అహంకారంతో ఎమ్మెల్యేలను సంతలో వస్తువులుగా కొనే కుట్రలను అడ్డుకోవడం ఇప్పుడు తెలంగాణ సమాజం ముందు ఉన్న అతి పెద్ద సవాల్. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం అవసరం. ప్రజా తీర్పును పరిరక్షించుకోవడానికి తెలంగాణ జర్నలిస్టు ఫోరమ్ ఆధ్వర్యంలో ఏం చేద్దాం...? అంటూ



డిసెంబర్ రెండవ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వెల్లడికి ఒకరోజు ముందు నిర్వహిస్తున్న కీలకమైన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మీరు హాజరై తెలంగాణ సమాజానికి ఈ విషయ ంలో అవసరమైన దిశానిర్దేశం చేయా ల్సిందిగా కోరుతున్నాం. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనా ల్సిం దిగా తెలంగాణ జర్నలిస్టు ఫోరమ్ తరవున ఆహ్వానిస్తు న్నామని ఈ సమావేశానికి విజ్ఞులు మేధావులు ఆలోచన పరులు హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించాలని వారు కోరారు.